ఆమె తల్లితోపాటు వచ్చి కార్లో కూర్చుంది. కారు స్టార్టయింది.

* * *

రయ్‌న బంజారాహిల్స్ మీదనుంచి సాగిపోయింది సీల్ కారు. అంతకంటే స్పీడుగా ప్రతిమ ఆలోచనలు దూసుకుపోయాయి గతంలోకి.

ఆ రోజు తనకి బాగా గుర్తుంది. అఖిల్‌కి బిల్డర్ అసోసియేషన్స్ తరపున ఆహ్వానం వచ్చింది. అతను ఎంత ఆనందించాడో ఆరోజు! వాళ్ళు అతనికి సన్మానం ఏర్పాట్లు చేసారు కూడా! ఒడ్డూ పొడుగులో మంచి ఏపుగా ఆరడుగుల ఎత్తులో అందంగా హుందాగా మంచి పర్సనాలిటీతో కర్లీ హెయిర్‌తో సొంపుగా అగుపించే కనుముక్కు తీరుతో చూడంగానే 'అందగాడే' అనిపించే అఖిల్ ఓ మాంచి బిల్డర్! కానీ పట్టుదల, కోపం, అహం, డబ్బు, కాపీర్ణం ఉన్న మనస్తత్వం!

ప్రతిమని ప్రేమించి పెళ్ళి చేసుకున్నాడు.

చదువుకన్నా అతని తెలివే అతని ఎదుగుదలకు బాగా తోడ్పడింది.

అసోసియేషన్ తరపున ఆహ్వానం రాగానే అంతెత్తున గెంతేసాడు. అంటే తనకు గుర్తింపు వచ్చిందని బిల్డర్‌గా!!

ఆమెను ఎత్తుకుని గిరగిరా తిప్పాడు.

''నువ్వూ వస్తున్నావ్ నాతో!! అన్నాడు.

''నేను రాను మీరెళ్ళండి'' అంది.

''ఏం ఎందుకు?'' ఆశ్చర్యంగా అడిగాడు.

''అంతగా నాకీ సన్మానాలు, స్పీచ్‌లు, పార్టీలు సభలు అంటే ఇష్టం ఉండవు.

''జరిగేది నీకు కాదు కదా! నాకు కదా! వస్తే ఏం?''

''నేను రాను. నాకు చాలా అవసరమైన కేసులు ఉన్నాయి ఈ పూట మీరెళ్ళి రండి!'' అంది.

''అంతేనా? కోపంగా అన్నాడు.

''ఆ అంతే'' మామూలుగా చెప్పింది.

శారద కూతురు ప్రతిమ, ప్రతిమ కూతురు ప్రీతి. మూడు తరాలు ఒకే యింట్లో ఉన్నాయి!

ప్రీతి అందాల భరిణె! ప్రతిమకి గారాలపట్టి! ఎఫ్.ఆర్.సి.యస్. ఫారిన్‌లో చేసి వచ్చింది. మిస్ ఆంధ్రా అనిపించుకుంది. అపోలో హాస్పటల్‌లో మెడికల్ ఆఫీసర్‌గా చేరింది. తన పేరున తల్లికట్టించిన 'ప్రీతీ నర్సింగ్ హోం'కి సాయంత్రం పూట వెళ్ళి వస్తూంటుంది తల్లికి తోడుగా. అక్కడ డ్యూటీ అయిపోగానే! తల్లి అడుగుజాడల్లో నడవటం ఆమె ప్రిన్సిపుల్స్‌ని పాటించడం ప్రీతికి అలవాటు యిష్టం కూడా!.

''ప్రోగ్రామ్ బాగా జరిగిందా?'' అడిగింది ప్రీతి. ''ఆ....'' తలూపింది ప్రతిమ.

శారద వచ్చి సోఫాలో వాలిపోయింది నీరసంగా. ప్రీతి వెళ్ళి టీ పట్టుకొచ్చింది ముగ్గురికీ.

తాగటం పూర్తి కాకుండానే ఫోన్ రింగయింది.

ఎవరు ఎత్తలేదు సరికదా! ఒకరి మొఖాలు ఒకరు చూసుకున్నారు.

ప్రతిమ ముఖం కందగడ్డలా ఎర్రగా మారిపోయింది.

ఆ ఫోన్ రావటంతో ఆమె చాలా మారటం ప్రీతికీ, శారదకీ ఇద్దరికీ తెలుసు.

''నీ గురించే నా భయం....'' ప్రతిమ అంది బాధగా.

''నేనెప్పటికీ నీ కూతుర్నే అనుమానం మానుకో'' హెచ్చరించింది. ప్రీతి. శారద మాత్రం బాధపడింది. ఆ యిద్దరి అనుమానాలకీ అపోహలకి అంతంలేదా అనుకుంటూ - ఏమిటో వీళ్ళిద్దరినీ చూస్తే మతిపోతోంది. అతి ప్రేమలు అభిమానాలు అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. వీళ్ళలో ... అవి వీడిపోయేదెప్పుడో, వాళ్ళిద్దరికీ మనశ్శాంతి కలిగేదెప్పటికో! ఈ బాధలు చూడటానికే దేవుడు నన్నింకా బ్రతికించాడేమో, లేదంటే ఆరోజు జరిగిన యాక్సిడెంట్‌లోనే పోయి ఉండేది కదా! హాయిగా నా ప్రాణం ఏ బాదరబందీలేక... అనుకుంటూండగా ఆమె కళ్ళ ముందు ఆ సంఘటనలే మెదిలాయి శారదకి.

ఆరోజు తనకీ బాగా గుర్తింది....

గుడికని వెళ్ళి తిరిగి వస్తూండగా, కారు యాక్సిడెంట్ అయింది. బాగా గాయాలు తగిలాయి తలకి. సమయానికీ ప్రతిమ ఊరెళ్ళింది. ప్రీతి విదేశాల్లో ఉంది. అప్పుడు తనని రక్షించింది ఆ జంటే కదా!

“అయితే రేపటి సంది నా పెళ్ళాం నీకాడ పనిచెయ్యడు. నే తీసుకెళ్తుండా...” అన్నాడు వీరయ్య.

“ఆమె వస్తానందా?”

“అది వచ్చేసింది... మళ్ళీ ఉతుకుతా... దానవ్వ” అంటూ జయ దగ్గరకు రాబోతుంటే జన భయంగా ప్రతిమ వెనక్కు నక్కి-

“డాక్టరమ్మా! నన్ను కాపాడు ఆ రాక్షసుడి బారినుంచి...” అంది.

“వాచ్‌మెన్ వీడిని బయటకు తరుము....”

“ఏయ్ ముసలాడా నా మీద చెయ్యి వేసావో నరికేస్తా!” అంటూ ప్రతిమ వెనక్కి వచ్చి

“ఏయ్ రావా నాతో, ఈడ ఎవడ్ని ఉంచుకున్నావేంటి?” అంటూ ఇంకా ఏదో అనబోతూంటే

“మిస్టర్... ఏంటి ఇక్కడ గొడవ, ఆమె రావంటోంది. వినపడట్లేదా? మర్యాదగా పోతావా పోలీసులని పిలవమంటావా?”

“నా పెళ్ళాం నాతో వస్తే ఈడ నాకేం పని? పోతా గిప్పుడు! అందాకా బోవంటే బోను-

“ఆమె రాదు”

“నరికేస్తా” అంటూ రెచ్చిపోతూంటే ప్రతిమ యింక లాభం లేదనుకుని పోలీసులకు ఫోన్ చేసింది.

మరికాసేపట్లో పోలీసు జీపు వచ్చింది, ఆమె తనని బెదిరిస్తోందనుకున్నాడు. కానీ నిజంగా పోలీస్ జీపు వచ్చేసరికి ఆశ్చర్యపోయి ఖంగుతిని పారిపోబోయాడు. కానీ వాళ్ళు అతన్ని పట్టుకున్నారు.

“డోంట్ మూవ్” అంటూ పిస్తోల్ గురిపెట్టి!”

ప్రతిమ పోలీసులకి జరిగింది చెప్పి, వాడి వొళ్ళు సాఫ్ చెయ్యండి కాస్త! ఆడదంటే అలుసుగా, లోకువగా ప్రవర్తిస్తూ మాట్లాడుతున్నాడు ఇష్టం వచ్చినట్లు కనీసం ఇది హాస్పిటల్ అన్న ఇంగిత జ్ఞానం అయినా లేదు ఆ పశువులో” అంది ఆవేశంగా.

అతన్ని జీపులోకెక్కించి ప్రతిమకి విష్ చేసి వెళ్ళిపోయారు పోలీసులు.

జయ జీపు వెళ్తున్న వైపే చూస్తోంది ఏడుస్తూ. ఆ ఏడుపు ఎందుకోసం? ఎవరికోసం

జయ మంచం దగ్గరగా వచ్చి కూర్చుంది.

''ఒళ్ళు బాగా నెప్పులుగా ఉన్నాయా?'' అడిగింది ప్రతిమ.

''అవునమ్మా!'' చెప్పింది జయ.

''ఇంజక్షన్ యిచ్చి టాబ్లెట్స్ అని వేసుకుని పడుకో! ఏమీ ఆలోచించకు''

''సరేనమ్మా!...''

''అతని సంగతేం ఆలోచించకు'' హెచ్చరించింది.

''ఆలోచించట్లేదమ్మా...'' చెప్పింది జయ.

''మరెందుకేడ్చావు. జీపు వెళ్తోంటే? ''కోపంగా అంది ప్రతిమ.

''వెళ్ళి ఆడ తన్నులు తినివచ్చి, ఆ కసితో మళ్ళీ నన్నుతుకుతాడేమోనన్న భయం వేస్తోందమ్మా...''

''నీకా భయం ఉండదు. నేను చూసుకుంటాను. పోలీసులచేతే నీ జోలికి రాకుండా గట్టి వార్నింగూ, ఓ కోటా యిప్పించేస్తాను. సరేనా!

''సరేనమ్మా... కానీ, కానీ '' అంటూంటే

''ఆ చెప్పు, ఏంటి కానీ కానీ అంటూ ఆ నసుగుడు'' రెట్టిస్తూ అడిగింది.

''అడివి ఆడ కొట్టకుండా చూడండమ్మా''

''ఏ కొడ్తే ఏం? నీ సంగతి అలా వాడు ఆలోచించాడా? లేదే! ఒళ్ళు చితక్కొట్టాడు. రక్తాలు కారేలా బాదాడు. వాడికి లేని జాలి నీకెందుకు? మొగుడనా? అదే, అదే మన ఆడవాళ్ళ వీక్‌నెస్.

ఇవే వాళ్ళకు స్వేచ్ఛని, హక్కులని, పొగరుని కల్పించే కవచాలు! ముందు మనం మారాలి. మనలో చైతన్యం రావాలి. అప్పుడే కానీ వాళ్ళ అరాచకాలు ఆపలేము'' అంటూ ప్రసంగము చెప్పుకుపోతుంటే జయకీ, కాంతానికీ నోట మాటల రాలేదు!

''నా మాటలు, చేష్టలు, నా ఆవేశం మీకు వింతగా అనిపించవచ్చు కదా! కానీ జయ ఒక్కసారి ఆలోచించు, ఆరోజు నీవు ఎలాంటి పరిస్థితిలో నాకు ఎదురయ్యావో? ఏ స్థితిలో నా దగ్గరకు వచ్చావో? గతం పీడ కలలాంటిదే అయినా మర్చిపోకూడదు. ఎందుకంటే గతం అనేది అనుభవం లాంటిది. సూక్తి లాంటిది. హెచ్చరిక లాంటిది. చేసిన తప్పులే మళ్ళీ

‘‘అంటే మర్చిపోతావంటావు. అంతేకానీ, నీకెందుకా భయం నేనెక్కడా నిన్ను వదలను. మర్చిపోనుగా అని మాత్రం ప్రామిస్ చెయ్యలేనన్నమాట’’ అంటూంటే కార్తీక్ పకపకా నవ్వేస్తూ.

‘‘అబ్బ ఈ కళ్ళజోడు మరపు సంగతే పొరపాటున నీకు చెప్పి ఇంత సంశయం అనుమానం నీకు కలిగించానన్నమాట! ...ఒకే, ఒకే, ప్రామిస్ నిన్ను నేను కట్టుకున్నాక ఎప్పుడూ విడిచి పెట్టను. వదలను. ఎక్కడా మర్చిపోయి వచ్చేయను సరేనా?’’ అంటూ ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుని నడుస్తూ పార్కు చేసిన కారు దగ్గరకు వచ్చాడు. ఆమె కారెక్కి కూర్చుంది. అతను బైకెక్కి కూర్చున్నాడు.

ఇద్దరూ రోజూ అలా కలుసుకోవటం, కాస్సేపు మాట్లాడుకోవటం, ఆ తర్వాత అతను బైకు మీద, ఆమె తన కారులో సొంత డ్రైవింగ్‌లో బై చెప్పుకుని బయలుదేరటం వాళ్ళకు అలవాటు.

ఎప్పుడైనా పార్కులతో, సినిమాలకో వెళ్ళటం చేస్తూంటారే కానీ, తరచుగా వెళ్ళి సమయం పాడుచేసుకోరు.

సరస, కార్తీక్‌లు చాలా విచిత్రంగా ప్రేమికలయ్యారు.

ఆ రోజు సరస కాలేజీలో మొదటిసారిగా అడుగుపెట్టింది.

అందంగా స్మార్ట్‌గా స్వీట్‌గా బొమ్మలా వుండే సరస ఇంజనీరింగ్ కోర్సులో చేరి ఆగమనం చేయగానే అక్కడి సీనియర్స్‌కి ర్యాగింగ్ పేరిట ఆమెనో పట్టుపట్టాలని అనిపించింది. యింకా తనకీ ఫ్రెండ్స్ కుదరలేదు ఎవరూ. అందుకే ఒంటరిగా వస్తోంది. అది చూసిన ఆ సీనియర్స్‌కి అందంతోపాటు ఆమె ఒంటరితనము అవకాశంగా దొరికి -

‘ఏయ్ నాటీ... ర్యాగింగ్ పేరిట నిన్నేం చెయ్యం కానీ - ఒక చక్కటి పాట పాడుతూ, డాన్స్ చెయ్యి నగ్మాలా, చాలు అంటూ చుట్టు గుమిగూడారు.

ఆమె తనకు పాటలు - డాన్సులు రావండి.

అలా కుదరదు పాడితే కానీ ఆడితేగాని వదలము అన్నారు.

ఆమె రావంటూ ఏడుపు మొఖం పెట్టింది.

సరే వదిలేస్తాం మా ఆరుగురికీ తలో కిస్ ఇచ్చి వెళ్ళిపో మిస్ అంటూ వేధించారు.

‘ఛీ పాడు - నాకలాంటివి అసహ్యం’ అంది.

‘అలాగా...’ అంటూండగా సౌందర్య వచ్చి,

‘తర్వగా తయారవ్వు. షాపింగ్‌కి వెడదాము’

‘ఎందుకూ?’

‘నీ బర్త్‌డే కదా సన్‌డ్రైవ్‌లో మాంచి డ్రెస్ తీసుకుందువుగాని’ అంటూంటే

‘ఏంటమ్మా నేనేమయినా ఇంకా చిన్న పిల్లనా? బర్త్‌డేలు, పార్టీలు, కొత్త బట్టలు కొనుక్కోడాలు చేయటానికి. మరో సంవత్సరం పోతే తాతగారిలా ఇంజనీర్‌వవుతాను. అంతేకదా తాతగారూ-’ అంటూ గారంగా అంటూంటే

‘మరి చిన్న పిల్లలా ఈ గారాలేమిటి?

‘ఢిల్లీరికి రాణి అయినా తల్లికి కూతురే కదా. మీ అందరి ముందూ నేనెప్పుడూ చిన్నదాన్నే-’

‘ఆ సంగతి మీ తాతగారికి తెలీటం లేదేమో, నీ పెళ్ళికోసం కంగారు పడుతున్నారు’ సౌందర్య వ్యంగ్యంగా అంది.

‘విషయాలు తెలిస్తే మీకూ కంగారు పుడుతుంది. నేను ఇంకా తాంబూలాలే అంటున్నాను. మీరు ఏకంగా పెళ్ళే చేసేసి ఆ తరువాతే ఆ మిగిలిందేదో చదువుకోమంటారు..’ అంటూ ఆయన గొణుక్కుంటున్నట్టే అన్నా అది దగ్గరగా ఉన్న సరసకి వినిపించిందే కానీ దూరంగా వున్న సౌందర్యకి వినిపించక, అర్థంకాక, ఏమిటా అన్నట్టుగా ఆయన్ని చూస్తూ

‘ఏంటంటున్నారు నాన్నా?’ అంది.

‘ఏం లేదు’ అంటూ ఆయన వెళ్ళిపోయారు.

‘ఏమిటో ఈ ఇంటి వాతావరణమే ఈ మధ్య కాలంలో వింతగా మారిపోయింది’ అనుకుంటూ సౌందర్య లోపలికి వెళ్ళింది.

తాతగారి మాటలు అర్థం అయీ, కాక ‘కొంప ముంచి ఇందాక కార్తీక్‌నీ తననీ చూశారా రోడ్డు మీద కారు దగ్గరే నిలబడి చాలాసేపు మాట్లాడుకున్నది’ అనుకుంది.

* * *

“ఇప్పుడు ఆవిడ సంగతి నాకెందుకు? ఎవరి గురించిన అనవసరపు టాపిక్‌లు నా దగ్గరకు రావటం నాకిష్టంలేదు” అంటూ వినయ్ అక్కడి నుంచి విసుగ్గా ముఖం పెట్టి లేచి వెళ్ళిపోతుంటే కిరణ్ ఆశ్చర్యంగా చూస్తుండిపోయాడు.

“ఏమయింది వీళ్ళకి? వీళ్ళ మధ్య ఏం జరిగింది? ఏదో జరగకపోతే వీళ్ళ ప్రేమ చెప్పంగానే అక్కడ ప్రీతి ముఖం ముడుచుకుపోయింది. ప్రీతి పేరు చెప్పంగానే ఇక్కడ వీడి ముఖం ముడుచుకుపోయింది. సమ్ థింగ్ ఈజ్ దేర్ అనుకుంటూ విస్తుపోయాడు. ఆలోచనలో పడ్డాడు. పదవులు ఎలాంటివైనా మనుషులందరూ ఒకటే కదా, ఆలోచనా సరళీ ఒకటే కదా! పైగా ఓ ఆడ, మగా మధ్య సన్నిహితం ఆపైన విరోధం మీన్స్?... ఎవరి ఆలోచన అయినా అదే ఆలోచిస్తాయి! ఆలోచనకు బ్రేక్ వేస్తూ ఫోన్ రింగయింది.

* * *

ప్రీతికి మనసేం బాగుండలేదు. కావల్సినంత డబ్బు మంచి హోదా, పలుకుబడి, మంచి ప్రొఫెషన్ అన్నీ ఉన్నాయి కానీ లేనిదల్లా మనశ్శాంతే!

తమ వృత్తిలో తమకు కావల్సినంత ఆనందం, తృప్తి ఉన్నాయి కానీ వాటిని పాడుచేస్తూ అశాంతి తమ జీవితాలతో, మనసులతో, మనుషులతో, మనశ్శాంతిలో ఆటలాడుతూ డామినేట్ చేస్తోంది.

అదే తనకి కానీ తన తల్లికి కానీ తన అమ్మమ్మగా కానీ అర్థం అవని సమస్య! అంశాంతి, ఆవేదనా అన్నది తమ కుటుంబానికి తమకీ వారసత్వంగా సంతరించుకుంటున్న ఆస్తా? లేక దేవుడి శాపమా? ఎప్పుడో అప్పుడు ఎక్కడో అక్కడ, ఎటు చూసినా, ఏదో విధంగా

తమ మనసులకి అశాంతే కలుగుతోంది. దానికి కారణం ఏమిటి? తాము ఎవరిని బాధించాము. ఎవరి ఉసురు పోసుకున్నాము. లేదా పూర్వ జన్మ పాపఫలమా? ఈ జన్మని అశాంతిగా నాగదోషంలా గడపటానికి?

కిరణ్‌ని మంచి స్నేహితునిగా భావించింది. కలిసి చదువుకుంది అతనితో, తనకి తెలియని ఎన్నో విషయాలను అతనే చెప్తూండేవాడు. తల్లి డాక్టరే అయినా, ఎందుకో కిరణ్‌తో చర్చించే ఏ సబ్జక్టయినా తనకు చాలా బాగా వచ్చింది. వచ్చేది. అలా గంటల తరబడి సబ్జక్ట్ డిస్కషన్‌లో ఉండేవారు తాము. కలిసి ప్రాక్టికల్స్ చేసేవారు సరదాగా! అతను ఎన్నోసార్లు ఏదో చెప్పబోతూంటే తను వినిపించుకునేది కాదు. పైగా పాయింట్‌ని డైవర్ట్ చేస్తూ-

''అయితే ఈడే ఉంటా .... బుద్ధిగా ఉంటా ... నాకు ఏదయినా పని ఇప్పించండి!''

''నీకు తగిన పనులు ఇక్కడేం లేవు''

''అయితే అఖిల్‌గారి కాడికి పోతా....'' అంటూంటే, ప్రతిమ వాడి మాటలకి షాక్ తింది.

* * *

జైలుకెళ్ళిన వీరయ్య మళ్ళీ వచ్చేసరికి ఏం జరగబోతోందోనని జయ కంగారు పడింది.

అయినా వెళ్ళి ఇంజక్షన్ ఎవరికో ఇవ్వటానికి సిరంజి రెడీ చేసుకుంటూంటే

''నేనిస్తానులే ... నీవు కాస్త అలా కూర్చుని కుదుటపడు'' అంటూ అని తను తీసుకుని మరో రూములోకి వెళ్ళి పేషంట్‌కి ఇంజక్షన్ ఇచ్చి వచ్చింది.

వచ్చి సీటులో కూర్చున్నా, ప్రీతి గురించిన ఆలోచనలు శారద గురించిన ఆలోచనలు, జయ గురించిన ఆలోచనలు, ఇలా వన్ బై వన్ కళ్ళముందు మెదలసాగాయి.

పాపం జయ భయంగా కూర్చుంది.

మళ్ళీ జయ భయంగా కూర్చుంది.

మళ్ళీ ఆ దుర్మార్గుడు వచ్చేసరికి ఆమె ప్రాణం పిల్లిని చూసిన ఎలకలా దడదడలాడసాగిందామె!

మరి ఎవరికయినా అలాంటి పరిస్థితి ఎదుర్కొంటే అలాంటి ఫీలింగ్ రాక తప్పదు.

ఆరోజు ఆ రోజు తనకీ బాగా గుర్తున్న రోజు, తను మర్చిపోలేని తన జీవితానికి తారసపడిన ఆ సంఘటన ఎలా మర్చిపోగలదు?

తను ఒక చోట ఓ ఫంక్షన్‌కి హాజరయి తిరిగి వస్తున్న వేళ బాగా చీకటి పడటమే కాదు, సమయం దరిదాపు పదకొండు గంటలయింది. వాన, చలి, చేతులు కొంకర్లు పోతూ కారు నడపటమే కష్టమై పోయింది. చిమ్మచీకటి, కారు లైట్ల కాంతి ఏమాత్రం సరిపోలేదు. ఆ చీకటి వాన జోరులో అలాగే వస్తోంది తను.

అటువంటి సమయంలో పరుగు పరుగున ఎదురొస్తున్న ఓ లేడీ తన కారుకి అడ్డం పడి తను బ్రేక్ వేసే లోపల యాక్సిడెంట్‌కి గురై చిన్న చిన్న గాయాలు తగుల్చుకుంది. ఆమెని తన కారులో తన హాస్పటల్‌కే అంత రాత్రి వేళ తీసుకొచ్చి చికిత్స చేయక తప్పింది కాదు. అసలే తన జీవితంలో లైఫ్ యాక్సిడెంట్లను ఎన్నో ఎదుర్కొన్నా, కారు యాక్సిడెంట్ జరగడం అదే ఫస్టు టైము. అందుకే చాలా కంగారు పడింది. ''మనసు చేత వంచింపబడి''

వెళ్ళకు వాడిని నమ్మి...'' అంటూ ధైర్యం హామీ, భరోసా యిచ్చి వెళ్ళనని హామీ తీసుకుంది జయ నుంచి.

సమసిపోయిన సమస్య మళ్ళీ తలెత్తింది.

నిజానికి జయకు భర్త దగ్గరకు వెళ్ళాలని ఉందేమో - ఎందుకుండదు. ఎంతయినా అతను మగాడు. ఈమె ఆడది. ఆడదాని ఆకర్షణ, మగాడి వంచనా విడదీయలేని బంధాల్లాంటివి. ఆమె తన మనసును వంచించుకుంటోందని భయం మాత్రమే. ఆమెను ఆపగల్గుతోంది తను గ్రహించలేదా ఏం?'' ఇలా ఆలోచిస్తూ ఎంత సేపు గడిసిందో కూడా ప్రతిమి గ్రహించుకో లేకపోయింది. గడియారం వంక చూసింది. దరిదాపు రెండు గంటలు కావస్తోంది.

ఏ జీవితాన్ని చూసినా ఏ జీవితంలోకి ప్రవేశించినా తన అంతగానం లోపలికి చొచ్చుకునిపోయి చాలా చాలా డీప్‌గా ఆ బాధలన్నీ కూడా తన నేలా ఆలోచించేయటం తన వైఖరి తన మనస్తత్వం! తన దుర్గుణం కథల్లోని పాత్రల్లా నటనల్లోని పావుల్లా, ఆ ఆలోచనలలో జీవించేస్తుంది కొన్ని గంటల సేపు.

కళ్ళు భారంగా ఉన్నాయి.

నిద్ర ముంచుకొచ్చింది.

జయ ఎప్పుడు పడుకుందో తను గమనించనేలేదు. తనా ఊహాలోకంలోకి కాక ఆలోచనా లోకంలోకి వెళ్ళిపోతే ఇహలోకంలో ఉండదు ఇక తను!

చిన్నగా తన మనస్తత్వానికి తానే నవ్వుకుంటూ వెనక్కి వాలింది.

''హు... ఏమిటో! ఒక్కో ఆడదాని జీవితం, ఒక్కో రకంగా...'' అనుకుంటూ నిట్టూరుస్తూ కుర్చీలోనే వెనక్కి వాలింది.

* * *

రఘునాథ్ మాధవి యింటికి వచ్చాడు.

తలుపు దగ్గరగా వేసి ఉంది.

అయినా మెల్లగా తోసుకుని లోపలికి వస్తూ

''మాధవీ... మాధవీ...'' అన్నాడు ఆమె బాత్రూమ్‌లో ఉంది.

ఆ పిలిచిందీ ఆ వచ్చిందీ ఎవరో గ్రహించుకుంది.

అఫెక్షన్  అనేది ఉందా. అది ఎవరిమీద. ఇలా గోపాలరావు ఆలోచనలు సాగిపోతున్నాయి. అతనిలో ఒక విధంగా టెన్షన్, భయం కమ్ముకున్నాయి'' అలా ఆలోచిస్తూనే తనకు తెలీకుండానే కనుకు పట్టేసింది అతనికి.

* * *

ఫోన్ రింగయింది.

ప్రతిమ తీసింది రిసీవర్‌ని.

''హలో....'' అవతలి కంఠం ఏంది.

ఠక్కున ఫోను పెట్టేసింది.

మళీ మళ్ళీ అలా రింగవుతూనే వుంది ఫోన్.

ఈసారి వార్నింగ్ యిద్దామని ఎత్తింది. కానీ అవతలి నుంచి.

''ఫోన్ పెట్టేస్తే సరాసరి యింటికే వచ్చేస్తా...''

మర్యాదగా విను'' అన్న హెచ్చరిక విని.

''సరసకి యాక్సిడెంటు దరిదాపు నెల అవుతోంది. ఒక్కసారియినా వచ్చావా, చూసావా, రిలేషన్‌తో కాకున్నా కనీసం ఓ డాక్టర్‌గా'' అంటూంటే.

''నా కవసరం లేదు. మీ కుటుంబంతో, మీ కుటుంబ సభ్యులతో ఇకపోతే పేరు మోసిన పెద్ద పెద్ద డాక్టర్లు ఉండనే ఉన్నారు. డాక్టర్లకేం కరువులేదు, సిటీలో.. అంతేకాకుండా మీ విషయాలు, మాతో స్నేహాలు, మా స్వవిషయాలు కూడా మీకు అవసరం. మరోసారి ఇలా ఫోన్స్ చేయటానికి కలవటానికి ఏదో వంకన మాట్లాడడానికే ప్రయత్నించకండి'' అంటూంటే.

''నేను ఫోన్ చేసింది మీ స్నేహాంల, సేవలకోసం కాదు''

''మరి?'' మొన్నటిదాకా అస్తమానం ఫోన్ చేయటంలో మీ ఉద్దేశ్యం ఏమిటి? మానుంచి ఏం కావాలి? ఏం కోరుకుంటున్నారు?'' కోపంగా అంది.

''సరస విషయం చెప్తే నీవు ప్రీతీ బాగా కేర్ తీసుకుంటారన్న ఆశతో మీరు ఇంటికి వచ్చాకే ఫోన్ చేయటం ఆరంభించాను. హాస్పటల్లో నీవు కానీ, ప్రీతికానీ నా ఫోన్ విని రెచ్చిపోయి మాట్లాడితే అది మీ ప్రెస్టీజ్‌కే మచ్చ అని ఇంటికి వచ్చేదాకా ఆగి వెయిట్ చేసి ఎంత రాత్రయినా ఫోన్ చేస్తున్నాను.

ప్రేమ దోమ, వన్ సైడ్ లవ్  కాదుకదా! కనీసం ఎవరిచేతా ఏ కబురు పంపించలేదు. ఈ కుంటి దానితో యింక నాకేంపని అనుకున్నాడా కొంపముంచి! ఇలా ఆలోచిస్తూ మనసు పాడు చేసుకుంటోంది సరస!

అందరూ ఆస్పత్రి వాతావరణం ఆమెకి బోర్‌కొట్టి అలా ముభావంగా ఉంటోంది కాబోలు అనుకుంటున్నారు. అసలు కారణం ఎవరూ గ్రహించలేకపోయారు.

అందుకే అడిగింది మాధవి.

''ఏం జరిగిందే అలా వున్నావు?'' అంటూ

సరస కిరణ్ గురించి చెప్పి ''అతని ఆదరణ, ఆపేక్ష, తపనలలో ఈసడంతయినా ప్రేమికుడనని చెప్పుకుంటున్న కార్తీక్‌కి లేవా? కనీసం చూడటానికైనా రావడం లేదు'' అంటూండగా, ఆ మాటలు వింటూ లోపలికొచ్చిన రఘు.

''సారీ, సరసగారు నాదే తప్పంతా! అతని విషయం మీకు అందించాలనే మీ ఫ్రెండ్ యింటికీ వెళ్ళాను'' అంటూ మాధవి వంక చూసాడు.

మాధవి అతన్ని సురసురా కోపంగా చూసింది అతను నవ్వుకుంటూ

''తీరా ఆ రోజు ఆమె యింటి దగ్గర...'' అంటూ ఆపాడు.

ఆమె కంగారు పడింది.

''ఈ పిచ్చాడు జరిగింది చెప్పేసి పరువు తీసేస్తాడా'' అనుకుంటూ మనసులో కళ్ళతో సౌంజ్ఞచేసింది.

''చెప్పొద్దు ప్లీజ్!'' అన్నట్లుగా.

''లేదు'' అని ఆగి.

''ఇంతకీ అసలు విషయం కార్తీక్ తండ్రిగారి తండ్రి అదే తాతగారు చనిపోయారు. తల్లీకొడుకులు ఊరెళ్ళారు. ఆ పక్కవాళ్ళు ఎవరో ఇచ్చిన టెలిగ్రామ్ అందగానే! పదమూడు రోజులు అయిపోయాయి. ఉదయమే వచ్చాడు. ఈ సంగతి మీకు నేను హాస్పటల్‌కి రాలేకున్నా, రాకపోయినా లతచేత కానీ మాధవి చేతకానీ, అందించమన్నాడు. నేను మాధవికి చెప్పి పంపిద్దామనే వెళ్ళాను. వాళ్ళింటికి! తీరా వెళ్ళేసరికి అద్భుత దృశ్యం అనుకోని అదృష్టంగా నాకు కలివి వచ్చింది'' అంటూంటే మాధవి మొఖం ఎర్రగా కోపంతో కందిపోయింది.

''ఏమిటది?'' ఆదుర్దాగా అడిగింది సరస.

''తాళం కప్ప!''

''అలాగా చూద్దాం పద...'' ప్రసాదరావు అంటూంటే

''తాతయ్య ముదు సరసని చూద్దురుగాని పదండి'' చిరాగ్గా అన్నాడు కార్తీక్.

''వీళ్ళూ మన వాళ్ళే బాబూ. ఫ్యామిలీ ఫ్రెండ్స్. ఇతనూ నీ వయసు వాడే! వీళ్ళ నాన్న నా కొడుకులా మెరిలేవాడు. మేము ఒకే చోట ఉండేవాళ్ళ?! తర్వాత ఈ మధ్యనేగా నీవు పుట్టిన పదేళ్ళకి ఈ పెద్దఇల్లు కొనుక్కుని ఇవతల పడ్డాం. అందాకా అందరం కలిసి ఒకింటి వాళ్ళలాగానే ఒకే కాంపౌండ్‌లో ఉండే వాళ్ళం. చాలా ఏళ్ళపాటు'' అని అతని భుజం తట్టి -

''పదవోయ్ మీ నాన్నని ముందు చూసి ఆ తర్వాతే మా సరసని చూస్తాను అందరూ నాకు కావల్సిన వాళ్ళే'' అంటూ

''కార్తీక్, నువ్వెళ్ళు ముందు మేము వీళ్ళ నాన్నని పలకరించి ఓ పావుగంటయినాక అక్కడికొస్తాం. ఎందుకంటే కాసేపు అక్కడ ఎక్కువ సేపే కూర్చోవాల్సి వస్తుంది కదా! ఆ... అన్నట్లు రూము నెంబరు ఎంత?''

''రూమ్ నంబర్ టెన్!'' చెప్పాడు కార్తీక్.

''అయితే నువ్వెళ్ళి అక్కడ కూర్చో - ఈ లోగా మేమూ వచ్చేస్తాం'' అంటూ ప్రసాదరావు, జానకి వెళ్ళారు. అనిల్ వెనకాలే!

కార్తీక్ సరస రూమ్‌కి వెళ్ళాడు.

అక్కడ సరస గోపాలరావు, అఖిల్‌తో మాట్లాడుతోంది. పక్కనే వినయ్, సౌందర్యలు కూర్చున్నారు. వాళ్ళంతా ఏదో విషయమై చర్చించుకుంటున్నారు. మాటల మధ్యలో వీరయ్యని వాచ్‌మెన్‌గా పెట్టుకున్న సంగతి కూడా ముచ్చటించుకున్నారు. అదే సమయంలో సడెన్‌గా-

సరస కార్తీక్‌ని చూసింది.

ఆనందం పట్టలేకపోయింది.

''హాయ్ కార్తీక్! హౌ ఆర్ టు?'' అంది.

అది విని అందరూ వెనక్కి చూసారు.

'కార్తీక్ అంటే ఇతనా? ఇతనికోసమే తన కూతురు అంతగా కలవరిస్తూ ప్రేమించేస్తూ ఆఖరికి ప్రాణాల మీదికి తెచ్చుకుని, చావు తప్పి కన్ను లొట్టపోయినట్లు కాలు విరుచుకుని

అప్పుడు జానకికి కళ్ళనీళ్ళు జలజలా రాలాయి.

అవి ఎందుకొచ్చాయో ఆ ముగ్గురికీ తెలుసు. మిగతా వాళ్ళకి తెలియకా కంగారు, ఆశ్చర్యం, సంశయం పుట్టాయి!

ప్రసాదరావు కొద్దిగా తేరుకుని

''మేమెవరిమో తెలుసమ్మా!'' అడిగారు.

''ఆ తెలుసండీ. కార్తీక్ అమ్మమ్మ, తాతయ్యలు...'' నవ్వుతూ చెప్పింది సరస.

''అంతేకాదమ్మా... నీకూ బామ్మ, తాతయ్యలమే!...''

అంటూ జానకి అంటే అందరూ ఆశ్చర్యపోయారు. షాక్ తిన్నట్టు ఫీలయ్యారు.

''ఎందుకాశ్చర్యపోతున్నారు? రేపు కార్తీక్‌కి సరసకి పెళ్ళి అయితే మేం సరసకి అదే వరస కాదా అయ్యేది... అందుకే ముందే వరస కలిపేసింది. ఎంతయినా ఆడ మనిషి కదా! ఆదుర్దా ఆనందం కొద్దీ...'' ప్రసాదరావు నవ్వుతూ అన్నాడు వాళ్ళ ఆలోచనలు సందేహాలు కనిపెట్టి.

అందరూ నవ్వుకున్నారు. ఆయన మాటలు విని అఖిల్ మాత్రం కోపంగా చూస్తూ

''అదొక జోకా? మీరందరూ నవ్వటానికి?... చిన్నపిల్లలు, వాళ్ళకు మంచీ చెడ్డా తెలియక వయసు తొందరలో ఉరకలేస్తే మనసుని కంట్రోల్ చేసుకోలేక ప్రేమలు, గీమలు అంటూ ఏదో ఒక సెలక్షన్ ఎవరో ఒక తోడును చూసేసుకుని, మనసు అంటే, మనుగడ అంటే, జీవితం అంటే సహజోడీ అంటే తెలియక మోజులో పడిపోటం ప్రేమ అనుకుంటారు. ముఖ్యంగా ఈ ప్రేమలు డబ్బును చూసి పుట్టుకొస్తాయి. డబ్బుతోనే ప్రేమలు, సంబంధాలు, బాంధవ్యాలు, వ్యామోహాలు, గౌరవాలు ఏర్పడతాయి. ఆడపిల్ల వల వేసిందంటే మగాడి వెనక ఉన్న ఆస్తి చూసి, మగాడు వల వేస్తాడంటే ఆడదాని వెనక ఉన్న ఆస్తి చూసి లేదా పెద్దల ప్రోత్సాహంతో ఇలాంటి లవ్ ట్రాక్‌లు వేస్తూంటారు. అలాంటిది లేత వయసులో కామెర్లలా కళ్ళకు మసకపొరలు కమ్మించి కళ్ళు పొరలతో కమ్ముకుపోయి ప్రేమ గీమా అంటూ పేట్రేగిపోతున్న పిల్లలను పెద్దలు కంట్రోల్ చెయ్యాలి లేదా హద్దుల్లో ఉంచాలి. లేదంటే వారి డబ్బాసే పిల్లలను ప్రేమపేర ఉసిగొల్పినట్లు అవుతుంది.

మనం పెద్దలం. వారిని అదుపాజ్ఞల్లో ఉంచే బదులు తగు కుతంత్రం, కుట్ర, స్వార్థం, అనిపించుకుంటుంది'' అంటూ అఖిల్ రెచ్చిపోతూ స్పీచ్ అందుకున్నాడు.

**ఆంధ్రజ్యోతి, 27-7-1998, పుట : 52-55, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మగాడా! నీకో నమస్కారం!!

### 15వ వారం

***"నీ అక్కరా.... నీ అక్క... మనింటి ఏకైక ఆడపిల్ల - మనింటి ఆడపడుచు - కార్తీక్ దాని కొడుకేరా, నీకు మేనల్లుడు" - అంటూ జానకి అంటూంటే అందరూ ఆశ్చర్యపోయారు. ఆ సంబోధనలు, చనువులు, తిట్లు వింటూంటే వాళ్ళకి అనుమానం కలిగింది కూడా! అఖిల్ వంక ఆశ్చర్యంగా అనుమానంగా చూస్తుంటే,***

"ఎందుకర్రా అలా చూస్తారు ఆశ్చర్యంగా! మేము అతను చెప్పకోకూడదనుకుంటున్నా, చెప్పకుండా నామర్ధ అనుకుంటున్న బీద - పేద - వృద్ధ - తల్లిదండ్రులము! ఇతను అతనికి మేనల్లుడే! అక్క కొడుకే!... కానీ, ఒకటి మాత్రం నిజం చెప్తున్నాము, పెద్దవాళ్ళము అబద్ధాలు చెప్పలేము - నమ్మండి! మాకు ఇక్కడి కొచ్చేవరకు ఎవరెవరు, ఏమిటి, అన్న వరసలు, మనుషులు, ఇతను మా కొడుకే మా కొడుకు కూతురే సరస - అనీ మాకెవరికీ తెలీదు ఆఖరికి కార్తీక్‌కి కూడా తెలీదు! అతను ఎవరో అమ్మాయిని ప్రేమించానని, ఆమెకు యాక్సిడెంటయిందని, చూడడానికి రమ్మంటూ వాళ్ళమ్మని ఒత్తిడి చేస్తుంటే, అసలే మామగారు పోయి అది బాధగా వుంది. అందుకని మేము ముందువచ్చి చూస్తాము సరదా అంటూ వచ్చాము - చూసాము! బంధుత్వాలు వరసలు విన్నాము. ముందు ఆశ్చర్యపోయినా - కించిత ఆనందం కలిగి, "ఇప్పటికైనా వీడు మారాడు" అని భ్రమించాము, కాబట్టే, పెళ్ళి ప్రస్తావన తెచ్చాము. ఛీ అనిపించుకున్నాము కాబట్టి - వెళ్ళిపోవటం నయమనుకుంటున్నాం - అంటూ కళ్ళనీళ్ళు పెట్టుకుని - కొంగుతో తుడుచుకుంటూంటే - జానకి, ... కార్తీక్‌కీ, ప్రసాదరావుకీ అక్కడ క్షణం వుండబుద్ధి కాలేదు. బయటకు వెళ్ళిపోయారు జానకమ్మనీ తీసుకుని

సరస "కార్తీక్, కార్తీక్, ప్లీజ్, కార్తీక్ నా మాట విను" అంటున్నా వినిపించుకోకుండా, వెనక్కయినా చూడకుండా వాళ్ళతో పాటే వెళ్ళిపోయాడు.

అఖిల్‌ని వినయ్ - గోపాల్‌రావు, సౌందర్య, పురుగుని చూసినట్టు చూసారు అతన్ని ఎవరికి వారే మనసుల్లో...

"నీ వెనుక ఇంత బ్యాక్‌గ్రౌండ్ హిస్టరీ వుందా? ఎవరు లేని ఏకాకిని - అనీ, తల్లీ, తండ్రి, అక్క వున్నా ఎవరూ లేని అనాధ అని చెప్పి ఇన్నేళ్ళు ఎంతగా నమ్మించావు! హాట్సాఫ్ టూ యూ..." అనుకున్నారు. సరస ఏడుస్తోంది వెక్కివెక్కి తండ్రి చేసిన పనికి! అఖిల్

అతను అటు వెళ్తున్న సమయంలోనే ఎదురొచ్చారు శేఖర్, అరుణలు. కిరణ్‌కి విష్ చేశారు. అదిచూసి వినయ్, వాళ్ళని సాదరంగా ఆహ్వానించి, తల్లినీ తాతగారిని పరిచయం చేసి వీళ్ళను వాళ్ళకి పరిచయం చేశాడు.

''చెల్లిలికి యాక్సిడెంట్ అయినప్పుడు చూసి, తీసుకువచ్చి ఇక్కడ జాయిన్ చేసింది వీళ్ళే... అప్పుడప్పుడు వీళ్ళు వచ్చి చూసెడుతున్నా మీరు వుండటం లేదు ఆ సమయంలో'' అన్నాడు.

వాళ్ళకు థాంక్స్ చెప్పారు గోపాలరావు, సౌందర్యలు.

''ఇంకా మీలాంటి ఉపకారస్తులు, మంచివాళ్ళు మానవత్వం కలవాళ్ళు వున్నారు కాబట్టే ఈలోకం ఇంకా ఇలా అయినా వుంది'' అన్నాడు గోపాలరావు.

''మా అమ్మాయిని మీ అమ్మాయని అనుకుని కాపాడినందుకు చాలా థాంక్సండీ'' అంది సౌందర్య. వాళ్ళు సరస ముఖం చూస్తూ, కళ్ళు ఎఱ్ఱబడటం, కళ్ళు వాచి వుండటం చూసి ఆశ్చర్యపోయారు.

''ఎందుకేసుడుస్తోంది.. ఎనీ ప్రాబ్లమ్...?'' అడిగాడు శేఖర్.

''నో...'' అంది సరస

''మరెందుకమ్మా ఏడుస్తున్నావు? అడిగింది అరుణ.

''వాళ్ళ డాడీ ఏదో విషయంలో కాస్త మందలించి వెళ్ళారు - అందుకని తేల్చుకుని రోషంతో ఏడుస్తోంది. యింకెంత? వారం! వచ్చే వారమే సరసని డిశ్చార్జ్ చేస్తున్నారు డాక్టర్'' అంది సరస తల్లి సౌందర్య

''అయితే - ఆరోచు ఆదివారం కదా. ఖచ్చితంగా వస్తాము మేము సరసా? మా సరసకి కట్టుతీయడం, ఆమె నడవడం కళ్ళారా చూసి ఆనందిస్తాము'' అన్నాడు శేఖర్.

సరస నవ్వింది.

''అమ్మయ్య'' అనుకున్నారు అంతా.

ఆ తర్వాత కాస్సేపుండి వాళ్ళు వెళ్ళిపోయారు. లత, మాధవిలు కూడా వెళ్ళారు. మళ్ళీ వచ్చే వారమే వస్తామంటూ చెప్పి.

* * *

ప్రతిమ కళ్ళు తెరిచి రిసీవర్ తీసుకుని అవతలి నుంచి ఆమె చెప్పిన మెసేజ్ అందుకుని కంగారుగా భయంగా ''నేను వెంటనే వస్తున్నాను.. కంగారు పడకు'' అంటూ

''జయా, ఇక్కడ చూసుకో. నేను అర్జంటుగా ఇంటికి వెళ్తున్నాను'' అంటూ హడావిడిగా ఏ విషయం చెప్పక బయటికి నడిచింది. కారు వేగంగా ముందుకు సాగింది.

ఆ స్పీడు చూసి జయ కంగారు పడింది.

* * *

ఇంటి ముందు కారాపి ప్రతిమ లోపలికెళ్ళింది. వస్తూనే ''ఏం జరిగిందీ?'' అంది.

ప్రీతి అప్పుడే ఎలాగో కష్టపడి శారదని మంచం వరకూ మోసుకొచ్చి పడుకోబెట్టింది. శారద ''అమ్మో అయ్యో నెప్పె నెప్పితో సచ్చిపోతున్నాను'' అంటూ ఏడుస్తోంది.

ప్రతిమ చెక్ చేస్తోంది. ప్రీతి చెప్తోంది.

''నువ్వు అమ్మమ్మని గుడికి తీసుకుని వెళ్ళి తీసుకువచ్చి దింపావుకదా! నువ్వు అటువెళ్ళంగానే కాస్పేపటికి భోంచేసింది. తర్వాత పడుకోబోయే ముందు 'బాత్రూమ్‌కి వెళ్ళి వచ్చి పడుకుంటే ఇంక ఉదయం వరకూ లేవక్కర్లేదు' అంటూ బాత్రూమ్‌లోకి వెళ్ళి... అయితే ఎవరివల్ల సబ్బు కింద జారిపడివుందో మన ముగ్గురివల్లా తెలియదు. కానీ, దానిమీద ఆ చీకట్లో కాలు వేసినట్లుంది. ఇంకేముంది జర్రున జారింది. కెవ్వున అరిచింది. అది విని నేను వెళ్ళి అప్పుడు బాత్రూమ్‌లో లైటు వేసి అమ్మమని చూసి సంగతి గ్రహించి ముందు వారగా తెచ్చి పడుకోబెట్టి నీకు ఫోన్ చేసాను. నువ్వు వచ్చే లోపల ఇదిగో ఇలా లాక్కుని వచ్చి పడుకోబెట్టాను. బహుశా తుంది దగ్గర ఫ్యాక్చర్ అయివుంటుంది. నెప్పి, వాపుతోపాటు సలుపు భరించలేకపోతోంది. లేచి నిలబడలేకపోతోంది. తల్లి చెక్ చేస్తున్నంత సేపు ప్రీతి తను చూసినది, గ్రహించినదీ చెప్తూనే ఉంది.

ప్రతిమ కోపంగా శారదను చూస్తూ.

''ఈ ముసల్ది చెప్తే వినదు కదా! ఎన్నిసార్లు చెప్తానో, బాత్రూమ్‌కి వెళ్ళేముంధు లైటు వేసుకో! చీకట్లో వెళ్ళకు. పెద్దదానివయ్యావు. జాగ్రత్త! అంటూ... అయినా వింటుదా? అక్కరేని వెధవ గొడవలు, వెధవ సంగతులు అన్నీ దీనికే కావాలి మరి. దీని వెనక వెనక ఉంటూ కాయలేక ఛస్తున్నా... '' అంటూ ఆవేశంగా అరిచి ''పద నర్సింగ్‌హోమ్‌కి తీసుకుపోదాం... దెబ్బ బలంగా తగిలింది. ఇ.సి.జి., ఎక్స్‌రే తీయాలి. ఐ థింక్ ఫ్యాక్చర్‌లా ఉంది. కమాన్, ఆలస్యం చెయ్యకుండా నడవాలి మనం'' అంటూ కంగారు పెడ్తుంటే శారద ''ఓమ్మో - ఓ అయ్యో నాకా ఇంజక్షన్, ఆస్పత్రులు వద్దు. నేను రాను మీ ఇద్దర్నీ డాక్టర్ని చదివించింది

అసహ్యించుకున్నారు. హేళన చేసారు. ఆ సాయంత్రం నాన్న ఆఫీసునుంచి వచ్చి నన్ను పిలిచారు. అప్పటికే బాగా ఏడ్చి ఏడ్చి ఉన్నాను. నాన్న ఇంకేం తిడతారో అన్న భయంతోనే మెల్లగా వెళ్ళాను. తలదించుకుని నిలబడ్డాను.

''ఏరా రిజల్ట్స్ చూసుకున్నానా?'' నాన్న అడిగారు.

''ఊ...''

''ఇది ఎన్నోసారి తప్పటం?''

''మూడోసారి...''

''ఏం బాగా చదవటం లేదా?''

''చదువుతున్నా... కానీ పరీక్షల సయమంలో చదివించి మర్చిపోతూ రాయలేకపోతున్నా....''

''ఎందుకు?''

''భయంతో!''

''అసలు చదివితే కదా మర్చిపోయేందుకు''

''లేదు నేను కష్టపడి చదువుతున్నాను''

''అందుకేనా ఫెయిలవుతోంది''

''బాగా టఫ్‌గా దిద్దుకున్నారేమో''

''నోర్ముయ్... మిగతా పిల్లలంతా పాసవగా లేంది నీ ఒక్కడి పేపర్లే టఫ్‌గా దిద్దుతున్నారా?''

''ఈసారి ఇంకా బాగా చదువుతా. తప్పకుండా పాసవుతా''

''సిగ్గులేదురా, అలా చెప్పడానికి. నీ అన్నలు చూడు. ఒకడు ఇంజనీర్. ఒకడు ఎమ్.బి.ఎ. చదివారు. వాళ్ళను చూసైనా బుద్ధితెచ్చుకో. కాస్త గడ్డి తిను''

''వాళ్ళతో నన్ను పోల్చకండి. నేను కాస్త డల్ అయినా నాకు చదువు అంటే ఇష్టమూ, శ్రద్ధా రెండూ లేవు.

''అలాగయితే మగపిల్లాడిని ఏం చేసి పెళ్ళాం బిడ్డలని రేపు సాకుతావు?''

''సార్ సార్ దిక్కుమొక్కు లేనివాడిని కనికరించండి సార్'' అన్నాను.

వాళ్ళు జాలిపడి -

''ఏ ఎవరూ లేరా ముందు వెనకా?'' అడిగారు.

''లేరు సార్ -నా అన్నవాళ్ళు లేరు-''

''తల్లీ దండ్రీ కూడా లేరా?''

''లేదు సార్ - ఈ మధ్యనే పోయారు యాక్సిడెంట్‌తో,''

''అయ్యో అలాగా! అయితే ఈ రోజు నుంచే జాయిన్ అవు - నమ్మకంగా వళ్ళువంచి పని చెయ్యి ''అని -

''భోజనం చేసావా ఈ పూట?''

''లేదు సార్''

''అయితే ఇదిగో, ముందు ఈ ఇరవై ఉండి, భోజనం చేసి, వచ్చి - పనిలో చేరు-'' అంటూ ఓ ఇరవై రూపాయలిచ్చి - మరో కుర్రాడిని నావెంట పంపి -'' ఇతను భోజనం చేసేవరకు ఇతనితోనే ఉండి - తీసుకువచ్చి పని నేర్పు - ఈ రోజు నుంచి ఇతను ఇక్కడే ఉంటాడు - ఇక్కడే పని చేస్తాడు'' అన్నాడు.

ఆతను చాలా మంచివాడులా ఉన్నాడు! నా కష్టం విని కరిగిపోయాడు - అక్కడే ఉండడానికే ఆశ్రయం కలిగించాడు. వారు 'ఎవరూ లేరు - అనాధని' అని చెప్పిన మాటకే కదా ఆదరణ - అండ - ఉద్యోగం దొరికింది. అందుకే ఎవరితోనైనా ఇకముందు అలాగే చెప్పాలుకున్నాను. ఆ విధంగా అక్కడ  రోజులు గడుస్తున్నాయి - ఇంతలో '' అంటూ ఆగాడు.

''ఇంతలో?'' ఎదురు ప్రశ్న వేసాడు రమేష్ -

''నీతో పరిచయం ఏర్పడింది! రోజూ ఆటో నడుపుతూ నువ్వు రావటం నాతో మాట్లాడటం, పెట్రోలు పోయించుకు వెళ్తుంటడం - ఇలా మన మధ్య చర్చలు సంభాషణలు - కబుర్లు - స్నేహభావం, ఏర్పాటు -'' అంటూంటే రమేష్ మధ్యలో-

''నేను అక్కడికే వచ్చి పెట్రోలు పోయించుకోటానికి కారణం నీ కోసమే! ఆ వంకన నిన్ను చూడటం, నీతో మాట్లాడటం, నీతో స్నేహం నాకు చాలా నచ్చేవి-'' అన్నాడు.

''అవును నాకు అంతే అనిపించేది. అలా మనిద్దరి మధ్య మంచి స్నేహం ఏర్పడిందికదా. ఇంతలో నీవు నీలాగే ఆటో నడపరా నైట్‌పూట అంటూ సలహా యిచ్చావు - అంతే కాకుండా ఆటో అద్దెకి ఇప్పించావు కూడా! అలా పగలు బంక్‌లో పని - రాత్రి ఆటో నడపటం ఇలా రేయి పగలు కష్టపడి నాలుగు డబ్బులు కూడబెట్టాను. ఆడా నీకు తెలుసుకదా-!!

''అవును గుర్తుంది. ఆ కూడబెట్టిన డబ్బుతోనే నీ చేతే సొంత ఆటో కొనిపించి - పెట్రోల్‌బంక్‌లో నీ ఉద్యోగం మాన్పించి - పగలు, రాత్రి కష్టపడి పనిచేసి, అదే, ఆటోనడిపి బాగా డబ్బు సంపాదించేలా చేసాను అంతేనా?'' అంటూ నవ్వాడు-

''అంతేకాదు - ఓ రూము ఇప్పించి అందులోకి నన్ను మార్చి - నా స్వశక్తితో సొంత ఆటోపైన బాగా సంపాదించేలా సహకరించి ప్రోత్సహించి ఎంతో అండగా నిలిచి నాకు ధైర్యం చూపించి నడిపించిన దేవుడివైనావు-

''అమ్మో - నన్ను దేవుడ్ని చేసెయ్యకా - ఆ తర్వాతే కథ చెప్పు - '' నవ్వాడు రమేష్ -

''ఇంకేముంది? నేను స్టాండ్ అవుతున్న సమయంలో మీ అమ్మగారికి సీరియస్‌గా ఉందంటూ టెలిగ్రామ్ రాగానే నువ్వు మీ వూరెళ్ళి పోయావు మళ్ళీ త్వరగా వచ్చేస్తానంటూ కానీ ఈ లోగా నా కథే మారిపోయింది.! అనుకోని మలుపు తిరిగింది!...

''ఏం జరిగింది?'' ఆదుర్దాగా అడిగాడు.

అఖిల్ ఆకలేస్తోంది - తినటానికేమయినా ఉండా అంటూ అడిగాడు. రమేష్ లోపలికెళ్ళి కార తీసుకువచ్చాడు రెండు ప్లేట్లనిండా - ''ఇది నాకు చాలా యిష్టం కదూ?'' అడిగాడు ప్లేట్లు చెరొకటి టీపాయ్ మీద పెడ్తూ - ''అవును, నీకు ఇంకా గుర్తుందా? నాకు ఇదంటే చాలా యిష్టం - ఇప్పటికే ఇంట్లో ఉంచుకుంటాను.

తీరుబడి సమయంలో తింటూంటాడు - ''అంటూ తినటం ఆరంభించాడు - మళ్ళీ తనే అడిగాడు -

''నువ్వు ఎప్పుడూ ఇంట్లో దాన్ని స్టాక్ పెట్టుకుంటావా?''

''అవును - నీ నుంచే నాకు అలవాటయింది కదా! ఇంట్లో ఉన్నప్పుడు చిరుతిండి కావాలనుకుంటే ఇదే తింటాను-'' అంటూ నవ్వి తనూ తినటం ఆరంభించి-

''చెప్పరా - వెరీ ఇంటరెస్టింగ్ స్టోరీ నీది... ఐమీన్ జీవితగాథ -'' అన్నాడు మళ్ళీ సర్దుకుంటూ అఖిల్ నవ్వి - రమేష్‌తో తన పూర్వపు స్నేహం, అనుబంధం, ఆత్మీయత అనుకోకుండా ఈ రోజు మళ్ళీ అదీ తను బాగా డిప్రెస్ అయి, జీవితం మీద, వ్యక్తులమీద,

‘‘నువ్వు చేస్తావా?’’ ఆశ్చర్యంగా.

‘‘అవును. కాఫీ, టిఫిన్, వంట అన్నీ నేనే చేస్తా. ఆమె వెళ్ళినప్పటినుంచి అవి చేసుకోటం నాకలవాటైపోయింది. వారు హొటల్ తిళ్ళు అంతగా నచ్చవు. సరిపడవు! నీకు తెలుసుకదా! అందుకే, మెల్లమెల్లగా అన్నీ నేనే నేర్చుసుకున్నా’’ అంటూ లేచి వంటింటి వైపుకు కదిలాడు.

ముఖం కడుక్కోగానే అఖిల్‌కి ముందు కాఫీ ఇచ్చాడు.

తర్వాత మిర్చి, కొత్తమీర, ఉల్లిపాయ ముక్కలు దట్టంగా వేస్తూ ఆమ్లెట్ తయారుచేసి తీసుకువచ్చాడు.

అఖిల్‌కి బాగా ఆకలిగా ఉంది. అందుకే కాదనకా, కడుపునిండా భోజనంలా టిఫిన్ లాగించేసాడు. తర్వాత మళ్ళీ ఓ కప్పు కాఫీ తాగి అతనికి థాంక్స్ చెప్పి

‘‘మళ్ళీ కలుస్తారా.... నీ కోఆపరేషన్‌కి చాలా థ్యాంక్స్’’ అంటూ అక్కడికి వెళ్ళి కారు తీసుకుని వెళ్తాను’’ అన్నాడు.

‘‘సరే కానీ నే చెప్పింది గుర్తుందిగా.. అలాగే చెయ్యి’’ రమేష్ అన్నాడు.

మరోసారి తన సలహా గుర్తుచేస్తూ ఇంటి ముందు నుంచి వెళ్తున్న ఆటో ఆపి, అది ఎక్కి కూర్చుని ‘‘అలాగే చేస్తా! ష్యూర్’’ అఖిల్ అన్నాడు.

ఆటో కదిలింది.

**- సశేషం**

**ఆంధ్రజ్యోతి, 4-9-1998, పుట : 62-65, జి. రామలక్ష్మి - హైదరాబాదు**

## మగాడా! నీకో నమస్కారం!!

### 21వ వారం

***ఆటోలో-***

***పది పదకొండు గంటల మధ్యలో వేణు, సుమని తీసుకుని హాస్టల్‌కి బయలుదేరాడు, ఆమె దారి మధ్యలో అతనితో "మీకు మీ యజమాని అంటే అంత అభిమానం ఎందుకండీ?" అడిగింది అనుమానంగా.***

"అదేం ప్రశ్న?" అంటూ ఆమె వైపు చూసాడు అదోలా.

"అది కాదు. ఎంత అభిమానం లేకుంటే ఆయన్నేకాక, ఆయనగారి మనవరాలెవరో కాలు విరగ్గొట్టుకుంటే అస్తమానం హాస్పటల్‌కి వెళ్ళి చూసివస్తున్నారు! పైగా ఈ రోజు నన్ను కూడా బలవంతంగా తీసుకెళ్తున్నారు" అంది సాగదీస్తూ. ఆమెకు అలా రావటం ఇష్టంలేదు.

అస్తమనాం! ఎందుకంటే అభిమానాలు ఎంతవరకూ ఉండాలో అంతవరకే ఉంటే బావుంటాయన్నది ఆమె అభిప్రాయం కనుక.

"నీకో విషయం నిజం చెప్పనా?"

"ఏమిటది?"

"గోపాలరావుగారు నా యజమానే కాదు. నా తమ్ముడి మామగారు కూడా! సరస అఖిల్ కూతురు!"

"అలాగా! మరి మనని చూస్తే అతను ఏమంటాడో? సరసకీ ఈ విషయం తెలుసా?" అనుమానాలు భయాలు వ్యక్తం చేస్తూ అంది సుమ.

"ఎవరికీ తెలియవు ఏ విషయాలు. ఇంతవరకూ అఖిల్ నా కంటపడనే లేదు"

"మరి అతని కూతురే సరస అని మీకెలా తెలుసు?" అనుమానంగా అడిగింది.

"ఒకసారి గోపాలరావుగారికోసం వాళ్ళింటికి వెళ్ళాను. అక్కడ చూసాను అఖిల్‌ని. అతనే ఆయన అల్లుడు అనీ, సరస, వినయ్ పిల్లలనీ, సౌందర్య నా మరదలే అనీ తెలిసింది! కానీ నన్ను అఖిల్ ఏమీ ఎరగని వాడిలా చూసి, ప్రవర్తించి, ఆ ఇంటితో యజమానితో పనితో కట్ చేయించాడు" బాధగా నొచ్చుకుంటూ చెప్పాడు.

''అయితే అతని కుటుంబంతో మీకేం పని? మనం ఎందుకు వెళ్ళాలి సరసని చూడడానికి?'' కోపంగా అడిగింది సుమ.

''నేను వెళ్ళేది అతనికోసం కాదు. సరస కోసం. నా యజమాని మీద అభిమానం కోసం ...'' ఏనాటికయినా వాడు మారకపోతాడా అన్న ఆశకోసం..'' అంటూండగా హాస్పటల్ రానే వచ్చింది. ఆటో ఆగింది. ఇద్దరూ దిగారు. వేణు ఆటో అతనికి డబ్బులు ఇచ్చి సుమతో కలిసి లోపలికి నడిచాడు. అప్పటికే అక్కడ గోపాలరావు, సౌందర్య, వినయ్ ఉన్నారు. సరస వీళ్ళ రాకను చూసి ''హాయ్ అంకుల్. హాయ్ ఆంటీ... రండి...'' అంది.

గోపాలరావు కూడా ''రండి... '' అంటూ చిన్నగా నవ్వి ''ఇంకెంతా, మా సరసని వచ్చే ఆదివారమే డాక్టర్ డిశ్చార్జ్ చేస్తున్నారు'' అన్నారు.

''అలాగా! చాలా సంతోషం! అయితే ఆ రోజు తప్పక వస్తాం.. ఎందుకంటారా? మళ్ళీ సరసని మేము చూడాలంటే కష్టంకదా!'' అంటూంటే

''అదేమిటోయ్ అలా అంటావు? ఇంటికి రావచ్చుగా సరసకోసం, నాకోసం...'' అంటూ గోపాలరావు కసురుతున్నట్టే అంటూంటే వేణు నవ్వి భార్య వంక చూసాడు.

''ఏం ఆవిడ రావద్దంటుందా? అక్కడ నీకేం పని లేదుకదా ఎందుకు వెళ్ళటం అంటుందా?'' నవ్వుతూనే అనేసారు.

''ఆ. అదేం లేదు. వస్తాము లెండి'' అన్నాడు. తర్వాత సుమ మెల్లగా సరస పక్కకు చేరి ఆపేక్షగా తల నిమిరి ''ఇంక మా సరస హాయిగా నడవచ్చు ఆదివారం నుండి'' అంది.

సరస సంతోషంగా నవ్వి ''మీరిద్దరూ నా మీద ఇంత అఫెక్షన్ చూపిస్తుంటే నాకు చాలా ఆనందంగా ఉంది'' అంది.

''అంతేకదమ్మా పెద్దనాన్నా అని నోరారా పిలిపించుకోలేని స్థితిలో ఉన్నాను. వావీ వరసలు దాచి, చివరికి ఓ ఫ్రెండ్స్‌లా పరిచయం చేసుకొవాల్సి వచ్చింది'' అంటూ మనసులోనే గొణుక్కున్నాడు వేణు. సుమ అతన్ని చూసింది. మనసులో నొచ్చుకుంది అతని పరిస్థితికి.

ఆ తర్వాత కాస్సేపు సుమ సౌందర్యలు ఏవేవో మాట్లాకున్నారు. వేణు, వినయ్, గోపాలరావులతో ముచ్చటించాడు. ఓ గంట తర్వాత ఇద్దరూ బయలుదేరుతూంటే

''ఆదివారం వస్తారుగా?'' సరస అడిగింది.

అతని స్వభావం ఆయనకి అప్పటికికానీ పూర్తిగా అర్థం అవలేదు.

''హు.. వట్టి డబ్బు మనిషి'' అనుకున్నాడు.

* * *

వీరయ్య మెల్లిగా అఖిల్ దగ్గరకొచ్చాడు.

''అయ్యా...'' భయంగా పిలిచాడు.

''ఊ... '' కోపంగా పలికాడు.

''అయ్యా....''

''ఊ చెప్పు...''

''నా భార్యని రమ్మనమని ఫోన్ చేసానయ్యా... ఆమె రానంటోంది''

''ఎందుకు? ఏం చేసావని?''

''ఏం చెయ్యలేదయ్యా. దానికి ఒళ్ళు బాగా బలిసి ఆ డాక్టరమ్మ అండ బాగా చూసుకుని మొగుడ్ని నన్నే కాదంటోంది, రానంటోంది''

''అయితే నేనేం చెయ్యను?''

''కాస్త చెప్పి, ఎలాగోలా వొప్పించి రప్పించండయ్యా!''

''అక్కడున్న డాక్టర్ మహా మొండిది. అహంకారి! ఆవిడ మొగుడ్ని ఆవిడే కాదనుకున్న మనిషి, పైగా నీ పెళ్ళాన్ని కూడా చేరదీసి చెడగొట్టి మార్చేసిన మహా గొప్ప వ్యక్తి...''

''అలా అనకండయ్యా.. ఫోన్ చేసైనా మాట్లాడినా భార్య నాకు నచ్చేట్టు చూడండయ్యా.. మీ కాళ్ళు మొక్కుతా....'' అంటూ వీరయ్య వచ్చి అమాంతం అఖిల్ కాళ్ళ మీద పడితే -

''అరెరే లేలే... నేనేం చెయ్యలేను. ఎందుకంటావా ఈ ఆడవాళ్ళు నయవంచకులు. మన మగవాళ్ళ అండ వాళ్ళకి అక్కర్లేదు. వాళ్ళ గుణాలు ఎటువున్నా మన మగాళ్ళని మాత్రం దుయ్యబడతారు. పచ్చి మోసగాళ్ళు'' అని ఒక్కక్షణం ఆగి -

''నేను మాట్లాడాను ఆ డాక్టరమ్మతో. కాఫీ ఆవిడకే ఆవిడ మొగుడు అక్కర్లేదుట. నీ భార్యకీ అక్కర్లేదుట. పైగా నీకు ఆమె చేత డైవర్స్ అదే విడాకుల నోటీసు కూడా

నుంచి వీరి మాటలు వింటూనే వున్నా అఖిల్ నాలిక ముందుకు చాపి ఆ...." అనుకున్నాడు పేపర్లో తలదూరుస్తూ.

* * *

ప్రీతి కారు సడన్‌గా ఒకచోట ఆగిపోయింది. అపోలో నుంచి వస్తున్నప్పుడు -

"ఏమయింది?" అంటూ డ్రైవర్‌ని అడిగింది.

"వాటర్ లేనట్లుంది. ఇంజన్ వేడెక్కింది... " అంటూ అతను దిగి కారు చెక్ చేసి డబ్బా తీసుకుని "ఇప్పుడే వస్తానమ్మా నీళ్ళు తీసుకుని" అంటూ అతను వెళ్ళి ఎక్కడినుంచో నీళ్ళు పట్టుకొచ్చి పోసాడు. కారు స్టార్ట్ అవుతుండగా అనుకోకుండా ప్రీతి అటు చెట్లవైపుకు చూసి అవాక్కయిపోయింది....

ఖంగుతింది. గబుక్కున కారు దిగి అటువైపుకి నడిచింది పరుగులాంటి నడకతో.

అక్కడ ఓ చెట్టుకి ఓ అమ్మాయి ఉరేసుకోవాలనే ప్రయత్నం చేస్తోంది. ప్రీతి వెళ్ళి ఆమెని వెనక్కిలాగింది. అయినా ఆమె తన ప్రయత్నం మానలేదు. ప్రీతిని నెట్టేసి మరీ ఉచ్చు మెడకి బిగించేసుకుంటోంది. అదే సమయంలో అక్కడికి డ్రైవర్ వచ్చాడు. ప్రీతి, డ్రైవరూ కలిసి ఆమెను వెనక్కి, వెనక్కి లాగి ఒడిసిపట్టుకున్నాడు. ఆమె గించుకుంటూ "నన్ను సుఖంగా ఉండనీయండి" అంటూ తాడు పట్టుకు వేళ్ళాడుతూంటే ప్రీతి చదువు తీసుకుని ఆమె చెంప మీద చాచి కొట్టింది. పైగా బరబరా ఈడ్చుకుంటూ వచ్చి తన కారులో కూలేసింది. డ్రైవరు కారు పోనిచ్చాడు. ఆమె ఏడుస్తోంది. ప్రీతి మౌనంగా ఉండే ఆమెని బాగా ఏడవనిచ్చింది. ఇంతలో నర్సింగ్ హోమ్ వచ్చింది. ప్రీతిని ఆమె అనుమానంగా అదోలా చూసింది. ప్రీతి నవ్వి "రా పర్వాలేదు. ఇది నా హాస్పటలే..." అంది ఆమె చెయ్యి పుచ్చుకుని తన వెంటే లాక్కెడుతూ, ఆమె సందిగ్దంగా ప్రీతిని చూస్తుంటే "నేను డాక్టరుని. అది మా హాస్పటల్. సందేహం తీరిందా? పద లోపలికి. అక్కడికెళ్ళి లోపల కూర్చున్నాక విశ్రాంతిగా మాట్లాడుకుందాం" అంది నవ్వుతూనే.

ఇద్దరూ లోపలికెళ్ళి కూర్చున్నారు. ప్రతిమ శారదని చూసి అప్పుడే వచ్చింది. ప్రీతి చెప్పగా కాంతం, ఆ అమ్మాయికీ, ప్రీతికి, మంచినీళ్ళు తెచ్చిచ్చింది.

ఇద్దరూ నీళ్లు తాగి ఖాళీ గ్లాసు మళ్ళీ కాంతానికి అందించారు. ప్రతిమ ఆ అమ్మాయిని చూసి ఏదో కేసు బాపతో, లేదా ప్రీతి స్నేహితురాలో అనుకుంది. కానీ ప్రీతి దారిలో తను చూసిన విషయం ఆమెని ఎలా బలవంతంగా తెచ్చింది విని ఆశ్చర్యపోయింది. పైగా కోపం తెచ్చుకుంది కూడా!

"జీవితంలో ఏ చూసాననీ అప్పుడే చావుకు సిద్ధపడ్డావు? అసలేం జరిగింది? ఎవరు నువ్వు?" అంటూ అడిగింది.

